క్లుప్తంగా

'కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు అన్యాయం చేశాయి'



కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులతో నర్సారెడ్డి భూపతిరెడ్డి

జీడిమెట్ల: దేశంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీలు కల్లబొల్లి మాటలతో యువతకు తీరని అన్యాయం చేశాయని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి అన్నారు. సోమవారం సుభాష్‌నగర్ డివిజన్‌కు చెందిన జీవన్, కార్తిక్‌రెడ్డి ఆధ్వర్యంలో యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. యువత కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపడం చాలా సంతోషకరమైన విషయం ఆయన అన్నారు. ప్రియాంక గాంధీ యూత్ డిక్లరేషన్, రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర యువతను ఆకర్షితులను చేశాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా అధ్యక్షుడు చాంద్‌పాషా, మండల కాంగ్రెస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు సదానందం, వినోద్‌కుమార్, రహ్మతుల్లా, మక్బూల్, జోసెఫ్, కిరణ్, అజయ్, రాకేష్, హేమంత్, మహేందర్, రాజు, నివర్తి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రాణప్రతిష్ఠాపన మహోత్సవాలు

జగద్గిరిగుట్ట: మగ్దూంనగర్‌లో శ్రీవైష్ణవిదుర్గా శ్రీచక్ర ఉపదేవతల సహిత ప్రాణప్రతిష్ఠాపన మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం పుష్పాదివాస, 24న ప్రతిష్ఠ పనాంగ, అగ్నిస్థాపన, కలశ స్థాపన, 25న ప్రతిష్ఠ పనాంగ హోమాలు, అష్టావదానాలు, అష్టవందనములు, 26న అభిషేకం, అలంకారం, కుంకుమార్చన, మంగళహారతి, దంపతుల సమేత కన్యాపూజ, అన్నదాన కార్యక్రమం, సాయంత్రం పల్లకిసేవ ఉంటాయని శ్రీ జయ గురు నవదుర్గా సేవా సమితి తెలిపింది. ఈ పూజలు ఉడిపి కొక్కే సుబ్రమణ్య మఠాధీశులైన శ్రీవిద్యాప్రసన్న తీర్థ స్వాముల వారిచే నిర్వహించనున్నట్లు పేర్కొంది.

తెలంగాణ సంస్కృతి గొప్పది



కూకట్‌పల్లి: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించారు. ×తెలంగాణ బహుళ సాంస్కృతిక విశిష్టత× అనే అంశంపై ఉపన్యాస పోటీలో విద్యార్థులు పాల్గొని ఉపన్యసించారు. తెలంగాణ జానపద గీతాలు, దేశభక్తి గీతాలపై నృత్య పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు సమన్వయకర్తలుగా డా. ఎంఏ మాలిక్, డా. వాణి, డా. విజయభాస్కర్‌రెడ్డి వ్యవహరించారు. న్యాయ నిర్ణేతలుగా డా. సాలయ్య, రవికుమార్, డా. శ్రీనివాసరావు, డా. వినోద్‌కుమార్ వ్యవహరించారు. ఈ పోటీలను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డా. అలివేలు మంగమ్మ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి గొప్పదన్నారు. తెలంగాణ జానపదం, సాహిత్యాన్ని, కళారూపాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనదేనని అన్నారు.



ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాం

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



కల్యాణలక్ష్మి లబ్ధిదారులతో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు రోజాదేవి, నార్నె శ్రీనివాసరావు

ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కల్యాణలక్ష్మి పథకం కింద మంజూరైన రూ.1,41,16,356 చెక్కులను సోమవారం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ 141మంది లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సంక్షేమ పథకాలకు ఏ లోటు రాకుండా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందన్నారు. పథకాల అమలులో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రోజాదేవి రంగారావు, నార్నె శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, రవీందర్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ వీరేశంగౌడ్, డివిజన్ల బీఆర్ఎస్ అధ్యక్షులు సంజీవరెడ్డి, సమ్మారెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, నాయకులు అనిల్‌రెడ్డి, రామకృష్ణగౌడ్, కార్తిక్‌రావు, ఎండీ ఇబ్రహీం, చంద్రమోహన్‌సాగర్, అనిల్ కావూరి, మున్నా, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డినగర్, పాపారాయుడు నగర్ కాలనీల్లో రూ.25లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజీ పైపులైన్ నిర్మాణ పనులను సోమవారం జలమండలి అధికారులతో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీల ప్రజల నుంచి వచ్చిన వినతి మేరకు ప్రతి డివిజన్‌కు ఒక కిలోమీటర్ చొప్పున భూగర్భ డ్రైనేజీ పైపులైన్ నిర్మాణ పనులు చేపడుతున్నామని అన్నారు. అత్యవసరం ఉన్న చోట, పొంగిపొర్లుతున్న ప్రాంతాలను గుర్తించి పనులు పూర్తి చేస్తున్నామని తెలిపారు. కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రధాన ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డీజీఎం వెంకటేశ్వర్లు, కూకట్‌పల్లి అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, పాపిరెడ్డినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, నాయకులు నాగేశ్వర్‌రావు, భాస్కర్‌రెడ్డి, ఆర్. భగవంతురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు.. అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సమీక్ష



సమావేశంలో పాల్గొన్న జెడ్‌సీ మమత, ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు, అధికారులు

కూకట్‌పల్లి: శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని వివేకానందనగర్, ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్, కూకట్‌పల్లి పార్టు డివిజన్‌ల పరిధిలోని పలు సమస్యలు,చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సోమవారం కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో జెడ్‌సీ మమత, ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

◆ ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్మికుల గైర్హాజరు విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. పనిచేయని కార్మికులను ఎస్ఎఫ్ఏ, ఎస్ఆర్పీలను వెనకేసుకురావటం సరైన విధానం కాదని హెచ్చరించారు. వివిధ ప్రాంతాల్లో శ్మశానవాటికల నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. వివేకానందనగర్, ఎల్లమ్మబండలలో నిర్మిస్తున్న శ్మశానవాటిక పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.

◆ అదే విధంగా నిజాంపేటలోని మెహఫిల్ హోటల్ వద్ద నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. భీమునికుంట, అలీతలాబ్, ఎల్లమ్మ చెరువు, అంబీర్ చెరువు, కిందికుంట చెరువుల సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగారావు, జీహెచ్ఎంసీ అధికారులు ఎస్ఈ చిన్నారెడ్డి, ఈఈ గోవర్ధన్, ఏఈ రాజీవ్, శివప్రకాష్, శ్రావణి, ఆశ, టౌన్‌ప్లానింగ్ సిటీ ప్లానర్ ఉమాదేవి, ఏసీపీ రాణి, టీపీఎస్‌లు సోమేష్, శ్రీనివాస్, ఏఎంఓహెచ్ మమత, ఇరిగేషన్ ఏఈ విశ్వం, వీధి లైట్లు ఏఈ మృదుల, ఎస్ఆర్పీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ల పర్యటన | సమస్యల పరిశీలన

గల్లీ గల్లీకి వెళ్లి నేరుగా సమస్యలు తెలుసుకుంటున్న ప్రజాప్రతినిధులు

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ ఆర్కే సొసైటీలో సోమవారం కార్పొరేటర్ సబిహా బేగం పాదయాత్ర చేసి స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇండియన్ గ్యాస్ గూడ్స్ లైన్‌లో, కన్యకా పరమేశ్వరి ఆలయం లైన్‌లో కొత్త డ్రైనేజీ లైన్‌లను వేయాలని స్థానికులు కోరారు. త్వరలో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరారెడ్డి, పార్వతమ్మ, జ్ఞానేశ్వర్, మహిమూద్, నరసింహ, సుభాన్, లియాకత్ ఆలీఖాన్, ఎండీ ఇబ్రహీం, నజీర్, తులసీరామ్, యోగిరాజు, స్వామి, సలీం తదితరులు పాల్గొన్నారు.

పలు నిర్మాణ పనులకు శ్రీకారం...

రాజీవ్‌గాంధీనగర్‌లోని ముస్లిం గ్రేవీయార్డ్‌ను సోమవారం మైనార్టీ సెల్ అధ్యక్షుడు గౌసుద్దీన్‌తో కలిసి కార్పొరేటర్ సబిహాబేగం ప్రారంభించారు. అనంతరం శివాజీనగర్‌లో సరస్వతి పాఠశాల వద్ద మంచినీరు రావటం లేదని కొత్త జంక్షన్ వేయడానికి పనులను ప్రారంభించారు. గాయత్రినగర్‌లో సీనియర్ సిటిజన్ కమిటీహాల్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐలయ్య, వీరారెడ్డి, అమిత్, సలావుద్దీన్, ఎల్లం, బాలయ్య, తులసీరామ్, సుదర్శన్, మాధవాచారి, సంజయ్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌లో పనులన్నీ పూర్తి



ఎల్ఐజీ, ఎంఐజీ ప్రాంతాల్లో పాదయాత్ర చేస్తున్న కార్పొరేటర్ శిరీష

కూకట్‌పల్లి: బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కేపీహెచ్‌బీకాలనీలోని ఎల్ఐజీ, ఎంఐజీ కాలనీల్లో సోమవారం కార్పొరేటర్ పగుడాల శిరీష బాబూరావు పాదయాత్ర చేశారు. అన్ని విభాగాల అధికారులతో కాలనీ సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. డివిజన్‌లో అభివృద్ధి పనులన్నీ దాదాపు పూర్తయ్యాయని పేర్కొన్నారు. పెండింగ్‌లో పనులను సైతం త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబూరావు, రంగమోహన్, తిరుపతిరావు, నాగేశ్వరరావు, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ, దినేష్, జాన్, పాపారాయుడు, లక్ష్మిరాజ్యం, ధనలక్ష్మి, రాజ్యలక్ష్మి, అరుణ, శాంతి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు ఉండొద్దు



కేపీహెచ్‌బీ డివిజన్‌లో అధికారులతో కలిసి పర్యటిస్తున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీ డివిజన్ పరిధిలోని 6వ ఫేజు, భగత్‌సింగ్‌నగర్ ఫేజ్–1లో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు సోమవారం అధికారులతో కలిసి పాదయాత్ర చేశారు. రోడ్ల మరమ్మతు పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం వచ్చే లోపు డ్రైనేజీ పైపులైన్ నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. అదే విధంగా పార్కుల్లో చిన్నారుల కోసం మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాజేష్, పాతూరి గోపి, కాలనీ అసోసియేషన్ సభ్యులు, ఏఈ సాయిప్రసాద్, బ్రహ్మయ్య, వాటర్ వర్క్స్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, విద్యుత్ శ్యామ్, ఫారెస్ట్రీ అంజయ్య, డాక్టర్ సాల్మన్, ఎస్ఆర్పీ శ్రీనివాస్, ఎంటమాలజీ మహేందర్, వీధి లైట్లు పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

భాగ్యరెడ్డి వర్మ గొప్ప సంఘ సంస్కర్త



జోనల్ కార్యాలయంలో భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జెడ్‌సీ మమత, అధికారులు

జోనల్ కమిషనర్ మమత

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ (జెడ్‌సీ) మమత పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... భాగ్యరెడ్డి వర్మ గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప నాయకుడన్నారు. జోగిని దేవదాసీ వ్యవస్థ రద్దు కోసం పోరాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు, డీసీలు, ఈఈఇలు, ఏఎంసీలు, జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దళిత వైతాళికుడు భాగ్యరెడ్డి వర్మ..

మూసాపేట: గ్రేటర్ హైదరాబాద్ ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కర్క నాగరాజు ఆధ్వర్యంలో భాగ్యరెడ్డి వర్మ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. మూసాపేట డివిజన్‌లోని అంబేడ్కర్‌నగర్ గూడ్స్ షెడ్ రోడ్డులోని పీజేఆర్ విగ్రహం వద్ద భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి నివాళులర్పించారు. శ్రామిక మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు శారదారెడ్డి మాట్లాడుతూ... భాగ్యరెడ్డి వర్మ దళిత వైతాళికుడని.. ఆది ఆంధ్రసభ స్థాపించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆయన జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కర్క దాకయ్య, పాషా, జగన్‌రెడ్డి, సుధాకర్, రాజు, అనిల్, వెంకన్న, శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



గూడ్స్‌షెడ్ రోడ్డులో నివాళులర్పిస్తున్న కర్క నాగరాజు, శారదారెడ్డి తదితరులు

పోగొట్టుకున్న బ్యాగ్ అప్పగింత



బ్యాగ్‌ను అప్పగిస్తున్న కూకట్‌పల్లి ఇన్‌స్పెక్టర్

భాగ్యనగర్‌కాలనీ: కూకట్‌పల్లి సుమిత్రనగర్‌కు చెందిన నిమ్మరాజ్ శేషుకుమార్ ఈనెల 20న ఆటోలో ప్రయాణిస్తూ తన బ్యాగ్‌ని పోగొట్టుకున్నాడు. ఈ బ్యాగులో రూ.5లక్షల విలువ చేసే రుద్రాక్షలు, రూ.20 వేల నగదు ఉన్నట్లు ఆదివారం కూకట్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కూకట్‌పల్లి ఇన్‌స్పెక్టర్ సురేందర్‌గౌడ్ ఆదేశాల మేరకు కానిస్టేబుళ్లు కబీర్, శ్రీకాంత్ సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా బ్యాగ్ దొరికిన వ్యక్తిని గుర్తించారు. అతడి వద్ద నుంచి స్వాధీనం చేసుకుని బ్యాగ్‌ను పోగొట్టుకున్న శేషుకుమార్‌కి తిరిగి అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి



శ్రీనివాసరావు (ఫైల్)

బాలానగర్: మద్యానికి బానిసైన ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన బాలానగర్ ఠాణా పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దండు శ్రీనివాసరాజు, కళ్యాణి దంపతులు. ఐడీపీఎల్ కాలనీలో నివాసం ఉంటున్నారు. భార్య కళ్యాణి ఊరు వెళ్లింది. దండు శ్రీనివాసరావు (45) ఇంట్లో నుంచి పొగలు రావటంతో ఎదురుగా ఉండేవారు చూసి అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేశారు. తాళం పగలగొట్టి లోపలకు వెళ్లి చూడగా నేలపైన అర్ధనగ్నంగా తల కింద దిండు తగలబడిపోయి ఉంది. మొహం, తల, చేతులు కాలిపోయి మృతి చెంది కనిపించాడు. మస్కిటోకాయిల్ లేదా సిగరెట్ కాల్చడం వల్ల కానీ ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని మృతుడు సమీప బంధువు తోట శ్రీనివాసరావు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

వడ్డేపల్లి నర్సింగరావుకు నివాళులు



వివేకానందనగర్‌లోని వడ్డేపల్లి నర్సింగరావు విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు, అభిమానులు

కూకట్‌పల్లి: ప్రజా నాయకుడు దివంగత వడ్డేపల్లి నర్సింగ్‌రావు 10వ వర్ధంతిని సోమవారం వివేకానందనగర్ డివిజన్‌లో నిర్వహించారు. వడ్డేపల్లి నర్సింగరావు నివాసం ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి వర్ధంతి పురస్కరించుకొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా కూకట్‌పల్లి గ్రామంలోని తాండ్రపాపారాయుడు విగ్రహం చౌరస్తాలో నర్సింగరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. పేదల కోసం వడ్డేపల్లి నర్సింగరావు చేసిన సేవలు మర్చిపోలేనివని కొనియాడారు. ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అనంత నాగరాజు, శ్రీనివాస్, రమేష్, సత్యనారాయణ, దినేష్, దారసాయి, శివ, యోగి, అఖిల్, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ హోమ్‌లో..

బౌరంపేట విలేజ్‌లోని వీఎస్ఆర్ సీనియర్ సిటిజన్స్ హోమ్ వద్ద ప్రజా సేవకుడు వడ్డేపల్లి నర్సింగరావు వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమం నిర్వాహక కమిటీ సభ్యులు, సీనియర్ సిటిజన్‌లు, వయోవృద్ధులు ఆశ్రమ ప్రాంగణంలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వృద్ధులు మాట్లాడుతూ నర్సింగరావు ఏర్పాటు చేసిన ఆశ్రమంలోనే నేటికీ ఆశ్రయం పొందుతున్నామని అన్నారు. ఆశ్రమ నిర్వహణ కమిటీ సభ్యులు వడ్డేపల్లి దామోదర్‌రావు, భాస్కర్‌రావు, వీఎస్ఆర్ అభిమానులు, శ్రీనివాస్, నాగరాజు, దినేష్, శివ పాల్గొన్నారు.

చెరువులు కబ్జా కాకుండా చర్యలు తీసుకోండి



కూకట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయంలో వినతి ప్రతం అందజేస్తున్న గొట్టిముక్కల వెంగళరావు

కూకట్‌పల్లి: చెరువుల కబ్జాలపై కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంగళరావు ఆధ్వర్యంలో సోమవారం కూకట్‌పల్లి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అల్లాపూర్ డివిజన్‌లోని మైసమ్మ చెరువు, కాముని చెరువులు కబ్జాలకు గురి కాకుండా చూడాలన్నారు. చెరువుల చుట్టూ ఫెన్సింగ్ వేయాలని.. కబ్జాదారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. 2019 నుంచి జరిగిన నిర్మాణాలు జరిగాయో వాటిపైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో బీ–బ్లాక్ అధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేంద్ర, ఎన్ఎస్‌యూఐ స్టేట్ జనరల్ సెక్రటరీ సయీద్ మిస్బా, తూము సంతోష్‌కుమార్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు షఫీయుద్దీన్, కేపీహెచ్‌బీ డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్‌కుమార్, అరవింద్ రెడ్డి, శోభా, ఫణీంద్ర, ఇలియాస్, అక్బర్, నిఖిల్, మనికంఠ, హుస్సేన్, వాహిద్, హైదర్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దొడ్ల వెంకటేష్‌గౌడ్ జన్మదిన వేడుకలు



కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, మాధవరం రోజాదేవి, యువ నాయకుడు దొడ్ల రామకృష్ణగౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్పొరేటర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సమ్మారెడ్డి, అనిల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాములు గౌడ్, షౌకత్ ఆలీ మున్నా, బాలస్వామి, మహేష్, షకీల్ మున్నా, పోశెట్టి గౌడ్, బాలరాజు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మీ,మధులత తదితరులు పాల్గొన్నారు.

మోచి కుల సంఘం ఆధ్వర్యంలో...


ఎన్టీఆర్‌నగర్‌లోని జగత్‌గురు శ్రీ సంత్ రవిదాస్ జీ మహరాజ్ సమగ్ర మోచి కుల సంఘం ఆధ్వర్యంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ జన్మదినం పురస్కరించుకొని యువనేత దొడ్ల రామకృష్ణగౌడ్ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి కార్పొరేటర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, పాండుగౌడ్, శివరాజ్, ప్రకాష్, మోజెస్, రవీందర్, సంతోష్ బిరాదర్, రాము, గంగారాం, నారాయణ, రాధేశ్యామ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ కార్యాలయం వద్ద..

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ జన్మదినం పురస్కరించుకొని సోమవారం కార్పొరేటర్ కార్యాలయం వద్ద యువనేత దొడ్ల రామకృష్ణగౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్ నేతి శంకర్ పుస్తకాలు, పెన్నులు, ప్యాడ్‌లు విద్యార్థులకు అందజేసి కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పార్టీ డివిజన్ అధ్యక్షుడు సమ్మారెడ్డి, వాసు, పోశెట్టి గౌడ్, శివరాజ్ గౌడ్, రాజేష్ చంద్ర, శ్రీధర్‌రావు, పార్టీ మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, మధులత పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న నేతి శంకర్



వేడుకల్లో రామకృష్ణగౌడ్, శివరాజ్‌గౌడ్, పోశెట్టిగౌడ్



సాయిబాబా ఆలయంలో అభిమానుల పూజలు

తల్లీబిడ్డ అదృశ్యం



మంజుల, కూతురు బిందు (ఫైల్)

బాలానగర్: దుకాణానికి వెళ్లొస్తానని వెళ్లిన ఓ మహిళ అదృశ్యమైన సంఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటేష్, మంజుల దంపతులు కుటుంబీకులతో కలిసి వినాయక్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. మంజుల ఎవరో గుర్తు తెలియని వ్యక్తితో ఫోన్ మాట్లాడుతుండగా భర్త వెంకటేష్ మందలించాడు. ఈనెల 20వ తేదీ సాయంత్రం 3గంటల సమయంలో ఇంట్లో ఉన్న భర్త వెంకటేష్‌తో దుకాణానికి వెళ్లొస్తానని మంజుల (28) తన చిన్న కూతురు బిందు (2)ను తీసుకొని బయటకు వెళ్లింది. ఎంతకీ తిరిగి రాక పోవడంతో ఆమె భర్త వెంకటేష్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

దేశానికి మంచి క్రీడాకారులను అందిస్తాం

టెన్నిస్ అకాడమీ నిర్వాహకుడు నర్సింహ



విజేతలకు బహుమతులు అందజేస్తున్న జర్నలిస్టు మధుసూదనాచారి, నిర్వాహకుడు నర్సింహ

కూకట్‌పల్లి: ఆల్విన్‌కాలనీలోని ఆదిత్య సుభాష్ టెన్నిస్ అకాడమీ నాన్ ర్యాంకింగ్ టెన్నిస్ టోర్నమెంట్‌లో అండర్ టెన్, అండర్ 12, అండర్ 14 బాలురు, బాలికలు మిక్స్‌డ్ ఈవెంట్స్‌లో పోటీలు నిర్వహించారు. మెన్ సింగల్స్, డబుల్స్ పోటీలు జరిగాయి. ఇందులో 100 మందికి పైగా క్రీడాకారులు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్ నుంచి సీనియర్ జర్నలిస్టు వడ్ల మధుసూదనాచారి విచ్చేసి మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో పాల్గొనటం ఆరోగ్యానికి ఎంతో మంచిదన్నారు. అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొని దేశానికి మంచిపేరు తీసుకురావాలని సూచించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వారికి సరైన శిక్షణ అందించి వారిని ఒకే స్థాయిలో చూడాలన్నారు. టెన్నిస్ అకాడమీ నిర్వాహకుడు నర్సింహ మాట్లాడుతూ.. ఇప్పటికే 40 నేషనల్ టైటిల్స్ కొట్టామని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించి దేశానికి మంచి క్రీడాకారులని అందించడమే తన కర్తవ్యం అని తెలిపారు. అదే విధంగా చేయ చేస్తున్న కృషికి ప్రభుత్వం కాని స్వచ్ఛంద సంస్థలు కాని ముందుకొచ్చి తోడూ నిలిస్తే మరిన్ని అద్భుతాలు సృష్టించే అవకాశాలు ఉన్నాయన్నారు.